Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

CS (Main) Exam, 2020

URC-C-TLG

# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (COMPULSORY)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు
*Time Allowed : **Three Hours***

గరిష్ఠ మార్కులు : **300**
*Maximum Marks : **300***

---

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

**ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :**

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు/విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటించక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)** unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---





Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

**Q1. ఈ క్రింది అంశాలలో ఏదైనా ఒకదానిని గురించి సుమారు ఆరువందల (600) పదాలలో వ్యాసరచన చేయండి :** *100*

(a) భారతదేశంలో ఆరోగ్య రక్షణ వ్యవస్థలు

(b) భారతీయ రైతు చట్టం, 2020 ఆవశ్యకత

(c) జాతీయ విద్యా విధానం, 2020 ఎదుర్కొంటున్న సవాళ్ళు

(d) ఈనాడు కృత్రిమ ప్రజ్ఞ (Artificial Intelligence) వలన ఉపయోగాలు

**Q2. ఈ క్రింది గద్య భాగాన్ని శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను స్పష్టంగా వ్రాయండి :** *12×5=60*

జీవితము, పర్యావరణల అనుబంధం ప్రగాఢమైనది. సమస్త ప్రాణికోటి జీవితం పర్యావరణపై ఎంతగానో ఆధారపడి ఉంటుంది. మన శరీరం, బుద్ధి, శక్తియుక్తులు, అనేక విశిష్ట లక్షణాలన్నీ పర్యావరణం మూలాననే రూపు దిద్దుకొని, వృద్ధిచెంది, సుస్థితిని పొందుతున్నాయి. నిజానికి ప్రాణికోటి జీవనం, పర్యావరణం ఎంత సన్నిహితంగా ఉంటాయంటే, ఆ రెండింటి పరస్పర సుస్థితీ తప్పనిసరి.

మానవులకు జీవాన్ని ప్రసాదించి, పరిపోషించేందుకు ప్రకృతి మనకు అనుగ్రహించిన రక్షణకవచమే పర్యావరణం. ప్రకృతి వనరులే పర్యావరణకు మూలకందం. అడవులు, నేల, కొండలు, నదులు, నీటి ఊటలు, ఎడారులు, విశాలమైన బయళ్ళు, లోయలు, రంగురంగుల పక్షులు, జంతువులు, పరిశుద్ధజలాలతో నిండిన నదులు, ప్రవాహాలు ప్రకృతిలో సమృద్ధంగా నెలకొని ఉన్నాయి. వీటితోపాటు సుగంధవాయువీచికలు, ప్రాణశక్తినిచ్చే వర్షాలను కురిపించే మేఘాలతో ప్రకృతి వనరులు నిండి ఉన్నాయి. మానవాళికి ఐశ్వర్యాభివృద్ధులను, మనశ్శాంతిని ప్రకల్పించేందుకు సంతులితమైన పర్యావరణాన్ని ప్రకృతే అనుగ్రహిస్తుంది. అయితే, ప్రకృతి యొక్క ఈ సమతుల్యత క్రమేపి దెబ్బతింటున్నది. ఆశ్చర్యమేమంటే మానవులు ప్రకృతి ప్రసాదించిన వనరులను ముందుచూపు లేకుండా అనాలోచితంగా దోచుకోవటం వల్ల పర్యావరణ వ్యవస్థ మొత్తం తన సమతుల్యతను కోల్పోతున్నది. ఇందువల్ల



Download FREE UPSC E-BOOKS FREE! CLICK HERE

Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

వందలాది సంవత్సరాల మునుపటి మంచుయుగం పునరావృత్తం కావటమో, ఉత్తర దక్షిణ ధ్రువాలలోని దట్టమైన మంచుపొరలన్నీ కరిగిపోయి పట్టణాలను, అడవులను, పర్వతాలను, జంతు జాలాన్ని, క్రిమికీటకాలను విధ్వంసకర తరంగాలు ముంచెత్తివేసే ప్రమాదం పొంచి ఉన్నది.

వాతావరణ కాలుష్యం, సమతుల్యత లేకపోవటం అన్న దుఃస్థితులు మనమే చేజేతులా చేసిన అకృత్యఫలాలని చెప్పాలి. ఈ సమతుల్యతా లోపం వల్ల భూ వాయు జల శబ్దకాలుష్యాలు ఏర్పడుతున్నాయి. వాతావరణ కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు, ఉదర రోగాలు, చూపు, వినికిడి తగ్గిపోవటం, మానసిక ఆందోళనలు, ఒత్తిడి మూలాన సంభవించే ఇతర వ్యాధులు కలుగుతాయి. భూమిపై మానవాళి మనుగడ నిమిత్తం ప్రకృతికీ, జీవజాలానికి మధ్య ఒక చక్కని సమతుల్యత, సమన్వయం సాధింపబడాలని మనందరికీ తెలుసు, భూమి సమస్తం పైరుపొలాలతో నిండిపోకుండా ఉండేందుకు శాకాహారులైన జంతువులు ఆవశ్యకమౌతాయి. ఆ జంతువుల సంఖ్యను నియంత్రించేందుకు మాంసభుక్కులైన జంతువులుండటం వల్ల సమతుల్యత సాధింపబడుతున్నది. ఈ మూడింటి శాతాన్ని ఎంతో సమన్వయంతో నియంత్రించటం జరుగుతుంది. ఆధునిక యుగం వచ్చేసరికి ఎన్నో వైజ్ఞానిక ఆవిష్కరణలు, పారిశ్రామిక ఉపాధులు, పురోభివృద్ధి, విస్తరణలతో ప్రజాసంఖ్య అదుపులేకుండా పెరిగిపోయింది.

(a) 'జీవనము – పర్యావరణము పరస్పరాధారితములన్న' అంశాన్ని వివరించండి. *12*

(b) ప్రకృతి – పర్యావరణముల మధ్యగల సంబంధం ఏమిటి ? *12*

(c) ప్రకృతిలోని సమతుల్యత పర్యావరణను ఏ విధంగా రూపొందిస్తుంది ? *12*

(d) పర్యావరణలో సమతుల్యత లోపించటం వల్ల సంభవించే ప్రమాదాలేమిటి ? *12*

(e) వాతావరణ కాలుష్యం వల్ల ఏయే వ్యాధులు కలుగుతాయి ? *12*



Download FREE UPSC E-BOOKS FREE! CLICK HERE

Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

**Q3. ఈ క్రింది ప్రస్తావికను మీ సొంత మాటలలో మూడవ వంతు పరిమాణానికి కుదించండి. దీనికి శీర్షిక అవసరం లేదు :** *60*

భారతదేశము యొక్క సమైక్యత, స్వాతంత్ర్యం ఒకే చిత్రానికి గల రెండు పార్శ్వాలు. సమైక్యత మన చేతుల నుంచి జారిపోతే స్వాతంత్ర్యం కూడా తెరిచిన తలుపుల నుంచి వెళ్ళిపోయినట్లుగా మాయమైపోతుంది. అందువల్ల జాతీయ సమైక్యతను పరిరక్షిస్తానని వాగ్దానానికి కట్టుబడి ఉండటం ప్రతి భారతీయుని యొక్క ప్రథమ కర్తవ్యం. భారతదేశంలో జాతీయ సమస్యలు భాషా సంబంధి సమస్యల కంటె ప్రధానమైనవి. దేశసమైక్యతను రక్షించే విషయంలో ఎటువంటి అవమానాలను ఎదుర్కొన వలసి వచ్చినా అందుకు సిద్ధంగా ఉండాలి. జాతి సమైక్యతను కాపాడేందుకు అన్యాయానికి లోను కావలసివస్తే ఎన్ని అన్యాయాలనైనా ఎదుర్కోవాలి. వీటిని ఓర్చుకోవటం ఎందుకంటే భారతదేశం ఒక్క జాతిగా బలపడి సుస్థిరమైతే ఏ బాహ్యశక్తులూ దాని ఆత్మగౌరవాన్ని భంగపరుపలేవు. మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా ఉంటే అంతర్గత కల్లోలాలు సమసిపోతాయి. ఒకవేళ అంతర్గత కల్లోలాలు ఉన్నప్పటికీ ఆర్థిక పురోగతి మూలాన ప్రజల దృక్పథంలో మార్పువచ్చి రాష్ట్రాల మధ్య మునుపటి విద్వేషాలుండవు.

జాతీయ సమైక్యతను కాపాడటంతో పాటు మనమంతా ఒకే జాతి అన్న ఏ ఆదర్శాన్ని రూపొందించేందుకు మనదేశం స్వాతంత్ర్య పోరాట సమయంలో కృషిచేసిందో ఆ ఆదర్శాన్ని సాకారం చేయటం మన బాధ్యత. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 73 సంవత్సరాలు కావస్తున్నది. అయితే మనమింకా ఎన్నో ఇతర లక్ష్యాలను సాధింపవలసి ఉన్నది. స్వాతంత్ర్యం అంటే తగినంత ఆహార వసతి, పరిశ్రమలను నెలకొల్పగల సామర్థ్యం మాత్రమే కాదు. స్వాతంత్ర్యం అన్న మాటకు స్వాత్మముక్తితోపాటు జాతి తన వ్యక్తిత్వాన్ని సమగ్రవికాసంతో అభివ్యక్తీకరించేందుకు వీలుగా ప్రతి వ్యక్తి యొక్క సంపూర్ణస్వేచ్ఛ అని వాస్తవికార్థం. ఆకలితో మాడుతున్న వ్యక్తి ముందువేదాంతాన్ని వల్లెవేయటం నిష్ప్రయోజకమవుతుంది.





Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

భారతదేశం నిన్నమొన్న ఏర్పడిన జాతి కాదు. మన దేశసంస్కృతివికాసానికి మూలమైన భాష ప్రపంచంలోని అత్యంత ప్రాచీన భాషలలో ఒకటి. భారతదేశంలో ఆవిర్భవించిన అతిపురాతనమైన గ్రంథం సమస్తవిశ్వంలో అత్యంత ప్రాచీనమైన గ్రంథంగా పరిగణింపబడుతున్నది. ఎన్నెన్ని దండయాత్రలు జరిగినప్పటికీ భారతదేశం మునుపటి సాంస్కృతిక నేపథ్యం నుంచి విడివడలేదు. ఆధునిక సాంకేతిక, వైజ్ఞానిక సంస్కృతుల ప్రవేశం వల్ల అతీతకాలంపై ప్రేమాభిమానాలు సన్నగిల్లలేదు. నిజం అంటే గత 250 ఏళ్ళలో మనకు అందించబడినది కాదు. అయితే గడిచిన ఆరువేల సంవత్సరాలుగా ఎన్నో విజ్ఞానావిష్కరణలు అభివృద్ధి చెందుతూ వచ్చిన మాటకూడా నిజమే. భౌతిక వస్తుసంపదతోపాటు పాపాచరణం లేని నీతివర్తనతో కూడిన సత్యసాధనతో ఒక నవీనయుగం రూపొందవలసిన ఆవశ్యకత ఇప్పుడెంతైనా ఉన్నది. భౌతిక సమృద్ధికోసం ఆత్మను దుర్వినియోగం చేయడం పాపంగా భావిస్తారు.

ప్రపంచంలోని అనేకదేశాలలో శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందటం మొదలైనప్పటి నుంచి ఒకనాటి విలువలకు, ఈనాటి దృక్పథానికి సంఘర్షణ ఏర్పడుతున్నది. పెక్కు దేశాలలో గతాన్ని త్రోసిరాజని వర్తమానం ఈనాడు విజయవంతమైంది. ఒక్క భారతదేశంలోనే చాలా రోజులుగా గతకాలానికి వర్తమానంతో ఘర్షణ ఇంకా కొనసాగుతున్నది. అయితే భారత దేశంలో ప్రాచీన విజ్ఞాన సంపద బలహీనమూ కాలేదు; కాలం చెల్లినదీ కాలేదు. ఆనాటి వివేకశీలితను పాటిస్తూనే మనదేశం వర్తమానం నుంచి భవితవ్యానికి పురోగమిస్తున్నది. తన ప్రయాణంలో ఇతోధికంగా అభివృద్ధిని చెందుతూనే ఉన్నది. మహనీయులైన రామకృష్ణ, వివేకానందుడు, తిలక్, అరవిందుడు మొదలైనవారు ఈనాడు మనము ప్రాక్తన విజ్ఞానవైభవాన్ని నిలుపుకొంటూనే భవిష్యత్తువైపు పురోగమించాలని ఉద్బోధించారు. మహాత్మాగాంధీ గతకాలపు విలువలలోని గొప్పదనాన్ని ముమ్మొదటిగా వివరించి చెప్పారు. ఆచార్య వినోబా భావే కూడా గత కాలపు కళ్ళద్దాల ద్వారా వర్తమాన భవిష్యద్దర్శనం కావించారు. ఆధునికతాభిమాని అయినప్పటికి రవీంద్రనాథ టాగూర్ ప్రాచీన విజ్ఞాన వైభవాన్ని ఎంతగానో సమర్థించారు. ఈ నాటికీ మనము గతాన్ని విడిచిపెట్టలేదు. గతమంటే మనకు అత్యంత గర్వకారణమైన అనూచాన సంప్రదాయం. *(363 పదాలు)*



Download FREE UPSC E-BOOKS FREE! CLICK HERE

Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

**Q4. ఈ క్రింది తెలుగువచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి :** **20**

నడుస్తున్నప్పుడు మీరు జాగ్రత్తగా లేకపోతే ఏ గోతిలోనో, బురదగుంటలోనో పడటమన్నది ఒక జీవిత సత్యం. విజ్ఞానశాస్త్ర పురోగతి కూడా అటువంటిదే అయిన సత్యం. మనము శాస్త్రాన్ని మానవాళి లాభానికి, ప్రగతికి ఉపయోగించినట్లైతే అది ఒక వరమైనపుడు శాస్త్రప్రయోజనాన్ని ఎవరూ కాదనలేరు. అయితే, శాస్త్రాన్ని విధ్వంసనోద్దేశంతో ప్రయోగించినట్లయితే అది కీడును కలుగజేసి మానవాళికి శాపమై పరిణమిస్తుంది. విజ్ఞానశాస్త్రం భౌతిక సౌఖ్యాలను, సౌకర్యాలను కలుగజేసినప్పటికీ విధ్వంసక శక్తి కారణంగా మనశ్శాంతిని, ఆనందాన్ని అందించటంలో విఫలమౌతుంది. భౌతికత వృద్ధిచెందటం వల్ల మానవజీవితం తీరిక లేనిదిగానూ, యాంత్రికం గానూ అయిపోయింది. తత్ఫలితంగా శాస్త్రవిజ్ఞానంలో అభివృద్ధి మానవులకు అంతశ్శాంతిని, సంతోషాన్ని కలుగజేయటంలో విఫలమైంది. నైతిక విలువలు, మానవతా గుణాలు దిగజారిపోయాయి ఇదంతా శాస్త్రవిజ్ఞానాన్ని దుర్వినియోగ పరచి తమను తాము ఘోరవిపత్తులోకి త్రోసివేసిన మానవుల తప్పే. అత్యధిక విధ్వంసానికి దారితీసే మారణాయుధాలు ఈ విజ్ఞాన శాస్త్రావిష్కరణల ఫలితమే.

ఎప్పుడు మానవులు స్వార్థ ప్రయోజనాన్ని విడనాడి విజ్ఞాన శాస్త్రాన్ని మానవాళికి సహాయకారిగా ఉపయోగిస్తారో, అప్పుడే విజ్ఞానశాస్త్రం మానవ జీవిత సంక్షేమానికి, అభ్యుదయానికి నిస్సందేహంగా తోడ్పడుతుంది.

**Q5. ఈ క్రింది ఖండికను ఇంగ్లీసు నుండి తెలుగులో అనువదించండి :** **20**

One of India's greatest musicians was M.S. Subbulakshmi, affectionately known to most people as 'MS'. Her singing brought joy to millions of people not only in all parts of our country, but in other countries around the world as well. In October 1966, MS was invited to sing in the great hall of the General Assembly of the United Nations in New York, while representatives of all the member countries listened. This was one of the



Download FREE UPSC E-BOOKS FREE! CLICK HERE

Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

greatest honours ever given to any musician. For several hours MS kept that international audience spellbound with the beauty of her voice and her style of singing; when the concert was over, the entire audience stood up and clapped as a sign of their appreciation of not only the singer but of the great music that she had carried with her from an ancient land. India could not have had a better ambassador. MS was the first musician ever to be awarded the 'Bharat Ratna', India's highest civilian honour. She was the first Indian musician to receive the Ramon Magsaysay Award in 1974 with the citation reading "exacting purists acknowledge Shrimati M.S. Subbulakshmi as the leading exponent of classical and semi-classical songs in the Carnatic tradition of South India".

**Q6.** **(a)** **ఈ క్రింది వాటిని మీసొంత వాక్యాలలో ప్రయోగించండి :** *2×5=10*

(i) ఋణాను బంధం *2*

(ii) కాకతాళీయం *2*

(iii) చుక్కెదురు *2*

(iv) చేటభారతం *2*

(v) తిలోదకాలు *2*

**(b)** **ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి :** *2×5=10*

(i) అడవి *2*

(ii) ఏనుగు *2*

(iii) తమ్ముడు *2*

(iv) పరిణయము *2*

(v) సంతోషము *2*





Get Printed Study Notes for UPSC Exams - www.iasexamportal.com/notes

(c) **ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి :** *2×5=10*

(i) అంధకారము *2*

(ii) తవరోహణము *2*

(iii) ఖ్యాతి *2*

(iv) పరోక్షము *2*

(v) పుట్టుక *2*

(d) **ఈ క్రింది పదాలలోని తప్పులను సరిచేయండి :** *2×5=10*

(i) గ్రంధాలయం *2*

(ii) ధనుంజయుడు *2*

(iii) మిత్రుడు *2*

(iv) విధ్వంసం *2*

(v) విషేషము *2*



Download FREE UPSC E-BOOKS FREE! CLICK HERE